



# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

సోమవారం, సెప్టెంబరు 19, 2022

సంపుటి : 10 సంచిక :14 రంగారెడ్డి ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ పేజీలు 6 వెల 4/-


# ఇంటి ముందే వైద్య పరీక్షలు

**చేవెళ్ల నియోజకవర్గ ప్రజలకు ఎంపీ గడ్డం రంజిత్‌రెడ్డి కానుక**

**మొబైల్ క్లినిక్ సేవల కోసం ప్రత్యేకంగా బస్సు ఏర్పాటు**

**బస్సును ప్రారంభించిన పురపాలక శాఖ మంత్రి కేటీఆర్**

**చేవెళ్ల ప్రజలకు గొప్ప బహుమతి ఇచ్చావంటూ మంత్రి ప్రశంస**




హైదరాబాద్ : ఇంటిముందే వైద్య పరీక్షలు నిర్వహించేలా 'ఆరోగ్య చేవెళ్ల' పేరుతో ఎంపీ రంజిత్‌రెడ్డి తన పుట్టిన రోజు సందర్భంగా ప్రత్యేక కార్యక్రమం ప్రారంభించారు. ఇందుకోసం ప్రత్యేకంగా మొబైల్ క్లినిక్ (ప్రత్యేక బస్)ను ఏర్పాటు చేశారు. ఈ మొబైల్ క్లినిక్‌ను ఆదివారం రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్ ప్రారంభించారు. ఈ మొబైల్ క్లినిక్ నియోజకర్గంలోని ప్రతి గ్రామానికి ముఖ్యంగా మారుమూల ప్రాంతాలకు వెళ్లి అక్కడి ప్రజలకు బీపీ, మధుమేహం, నోటి, రొమ్ము, గర్భాశయ క్యాన్సర్ వంటి వ్యాధుల నిర్ధారణ పరీక్షలతో పాటు ఇతర పరీక్షలను ఉచితంగా చేయనున్నారు.కొన్నేండ్లుగా తాను నిర్వహిస్తున్న మెడికల్ క్యాంపుల్లో 25 శాతం మంది ప్రజలు బీపీ, మధుమేహం, పలు రకాల క్యాన్సర్ వ్యాధులతో బాధపడుతున్నారని గుర్తించినట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో వారిలో ఈ వ్యాధులను ముందుగానే గుర్తించేందుకు ఈ మొబైల్ క్లినిక్ ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. దీని ద్వారా నియోజకవర్గంలోని 3 లక్షల మంది ప్రజలు వైద్య పరీక్షలు సులువుగా చేసుకునే అవకాశం ఉందని పేర్కొన్నారు.

**మంత్రి కేటీఆర్ ప్రశంస..**

చేవెళ్ల నియోజకవర్గ ప్రజలకు పలు రకాల వైద్య పరీక్షల కోసం మొబైల్ క్లినిక్‌ను ఏర్పాటు చేసిన ఎంపీ రంజిత్‌రెడ్డిని మంత్రి కేటీఆర్ అభినందించారు. ఈ మేరకు ట్విట్టర్ ద్వారా చేవెళ్ల ప్రజలకు గొప్ప బహుమతి ఇచ్చావంటూ ప్రశంసించారు. ప్రజలకు చేస్తున్న ఈ సేవాభావం ఇలాగే కొనసాగాలని అభిలషించారు.



# కేసీఆర్ పెద్ద రజాకార్

## మజ్లిస్ చేతిలో సీఎం కీలు బొమ్మ: సంజయ్

మల్కాజిగిరి : సారు–కారు.. కేసీఆర్ పెద్ద రజాకార్ అని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ ఎద్దేవా చేశారు. ఖాసిం చంద్రశేఖర రజ్వీ (కేసీఆర్) పాలన నుంచి ప్రజలకు త్వరలోనే విముక్తి కల్పిస్తామని చెప్పారు. మజ్లిస్ చేతిలో సీఎం కేసీఆర్ కీలు బొమ్మ అని విమర్శించారు. బీజేపీకి ప్రజల్లో వస్తున్న స్పందన చూసి కేసీఆర్ గజగజ వణికిపోతున్నారన్నారు. రజాకార్ల చేతిలో 4,500 మంది బలైతే.. శనివారం కేసీఆర్ నిర్వహించిన జాతీయ సమైక్యత వేడుకల్లో కనీసం నిజాం పేరెత్తలేదని మండిపడ్డారు. తెలంగాణ ప్రజలకు ఆయన క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రజా సంగ్రామ యాత్రలో భాగంగా ఆదివారం మల్కాజిగిరి నియోజకవర్గంలో సంజయ్ పాదయాత్ర కొనసాగింది. ఈ సందర్భంగా మల్కాజిగిరి చౌరస్తాలో ఆయన ప్రసంగించారు. గిరిజన రిజర్వేషన్‌ను ఎవరు అడ్డుకున్నారని ప్రశ్నించారు. గిరిజనులను మోసం చేసి దొంగ జీవోలు ఇచ్చి డ్రామాలాడుతుంది కేసీఆర్ కాదా..? అని నిలదీశారు. పోడుభూములకు పట్టాలివ్వకుండా అడ్డుకున్నదెవరని అడిగారు. తక్షణమే గిరిజనులకు 10% రిజర్వేషన్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్, ఎంఐఎం, టీఆర్ఎస్, కమ్యూనిస్టులంతా ఏకమైనా బీజేపీని ఏమీ చేయలేరన్నారు. తెలంగాణలో జరుగుతున్న ప్రతి అభివృద్ధి వెనుక కేంద్రం నిధులున్నాయని, కానీ అవి కేసీఆర్ జేబులో వేసుకుంటున్నారని ఆరోపించారు. కేంద్రం 2.4 లక్షల ఇళ్లకు డబ్బులిస్తే ఎంతమందికి డబుల్ బెడ్‌రూం ఇళ్లు ఇచ్చారని ప్రశ్నించారు. ఎంఎంటీఎస్ కోసం కేంద్రం రూ.600 కోట్లు మంజూరు చేస్తే రాష్ట్ర ప్రభుత్వం తన వాటా రూ.430 కోట్లు ఇవ్వడం లేదని చెప్పారు. సంజయ్ పాదయాత్ర ఎల్‌కే ఆస్పత్రి, వాణీనగర్, ఆర్‌కేనగర్, సఫిల్‌గూడ, ఆనంద్ బాగ్, వినాయక్‌నగర్, నేరేడ్‌మెట్ మీదుగా యాప్రాల్ వరకు కొనసాగింది.

# సాహితీవేత్త నిజాం వెంకటేశం మృతి



హైదరాబాద్ : ప్రముఖ సాహితీవేత్త, సాహిత్య బంధువు, ప్రచురణకర్త నిజాం వెంకటేశం గుండెపోటుతో ఆదివారం సాయంత్రం సికింద్రాబాద్ అపోలో దవాఖానలో కన్నుమూశారు. సుమారు 6 దశాబ్దాలుగా సాహిత్యంలోనే జీవిస్తూ, అదే శ్వాసిస్తూ అనేక ప్రముఖ గ్రంథాలను ప్రచురించారు. 80వ దశకంలో 'దిక్సూచి' అనే కవితా పత్రికను ప్రారంభించి ఎంతోమంది కొత్త, పాత కవులకు వేదికగా నిలిచారు. పుస్తకాన్ని అమితంగా ప్రేమించే ఆయన ఎలక్ట్రికల్ ఇంజినీర్‌గా పనిచేస్తూనే ప్రతినిత్యం గ్రంథాలను అన్వేషించేవారు. తనకు సాధ్యమైనంత వరకు కవులు, రచయితలకు చేదోడువాదోడుగా నిలిచేవారు. వెంకటేశం మృతి సాహితీ లోకానికి తీరని లోటని, ఆయన స్థానాన్ని భర్తీ చేసే మరొకరు లేరంటే అతిశయోక్తి కాదని పరిశోధకుడు ఆచార్య జయధీర్ తిరుమలరావు ఒక ప్రకటనలో నివాళులర్పించారు. వెంకటేశం అంత్యక్రియలు మంగళవారం జరుగనున్నాయి.

# కేరళలో ఉత్సాహంగా జోడో యాత్ర



తిరువనంతపురం : కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చేస్తున్న భారత్ జోడో యాత్ర కేరళలో ఉత్సాహంగా సాగుతోంది. ఆదివారం 11వ రోజుకు చేరిన ఈ యాత్ర కేరళలోని అళప్పుజ జిల్లా అంబాళప్పుజ నగరం నుంచి ఉదయం 6.30 గంటలకు అట్టహాసంగా ప్రారంభమైంది. స్థానిక నేతలు వందల సంఖ్యలో తరలి వచ్చి రాహుల్‌కు మద్దతుగా పాదయాత్రలో పాల్గొన్నారు. అయితే.. ఆదివారం నాటి యాత్రలో చిత్రమైన సన్నివేశం చోటు చేసుకుంది. అంబాళప్పుజ నగరంలోని హరిపాద్ ప్రాంతంలో ఓ చిన్నారి కూడా యాత్రలో అడుగులు వేసింది. ఇంతలో ఆ చిన్నారి ధరించిన పాదరక్షల బెల్ట్ ఊడిపోయింది. అది గమనించిన రాహుల్.. ఎలాంటి భేషజాలకు పోకుండా బాలిక పాదరక్షల బెల్ట్‌ను సరిచేశారు. ఇంతలో కొందరు ఈ దృశ్యాన్ని తమ సెల్‌ఫోన్లలో బంధించి.. సోషల్ మీడియాల్లో పోస్ట్ చేశారు. పాదయాత్రలో తనను చూసేందుకు రోడ్డుకు ఇరువైపులా బారులు తీరిన ప్రజలను రాహుల్ పలకరించారు. కొన్ని సందర్భాల్లో భద్రతను సైతం పక్కన పెట్టి బారికేడ్లకు ఆవల ఉన్న మహిళలను, యువకులను వారి సమీపంలోకి వెళ్లిమరీ పలకరించారు. ఒక గంటపాటు నిర్విరామంగా నడిచిన రాహుల్.. రోడ్డుపక్కనే ఉన్న టీ స్టాల్ దగ్గర ఆగి.. టీ తాగారు.

**కాంగ్రెస్ లేని 'కూటమి' వృథా! : జైరాం రమేశ్**

కాంగ్రెస్ లేని బీజేపీయేతర పార్టీల కూటమిని ఊహించలేమని ఆ పార్టీ సీనియర్ నేత, కేంద్ర మాజీ మంత్రి జైరాం రమేశ్ వ్యాఖ్యానించారు. ఒకవేళ ఆయా పార్టీలు కూటమి కట్ట డం సాధ్యమేనని భావిస్తే వారు 'పిచ్చివాళ్ల స్వర్గం'లో ఊయలలూగుతున్నారనే భావించాల్సి ఉంటుందని తీవ్రంగా స్పందించారు. పీటీఐకి ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన మాట్లాడుతూ ఆమ్ ఆద్మీపార్టీని బీజేపీకి బీ–టీమ్‌గా అభివర్ణించారు.




# కేసీఆర్‌కు జాతీయ పార్టీ పెట్టే హక్కు

**సీపీఎం ప్రధాన కార్యదర్శి ఏచూరి**

**ఈడీ మా మీదకూ వస్తుందేమో!**

**ఈడీ లేకుంటే బీజేపీ లేదు**

**మతోన్మాదుల ఓటమే లక్ష్యం**

హైదరాబాద్ : ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావుకు జాతీయ పార్టీ పెట్టుకొనే హక్కు ఉన్నదని సీపీఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి చెప్పారు. బీజేపీ మతోన్మాద, అరాచక పాలనకు వ్యతిరేకంగా పోరాడే ప్రగతిశీల, లౌకిక, ప్రజాస్వామ్య పార్టీలతో కలిసి పనిచేయడానికి తాము సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. దేశంలో రాజ్యాంగ, ప్రజాస్వామ్య, లౌకికవాద, ప్రజాహక్కుల పరిరక్షణ కోసం బీజేపీని ఓడించాల్సిన అవసరం ఉన్నదని వివరించారు. ఆదివారం ఆయన హైదరాబాద్‌లోని సీపీఎం రాష్ట్ర కార్యాలయం ఎంబీ భవన్‌లో మీడియాతో మాట్లాడుతూ.. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) లేకుంటే దేశంలో బీజేపీనే లేదని ఎద్దేవా చేశారు. ఈడీతో భయపెట్టి, బెదిరించి ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన ప్రభుత్వాలను బీజేపీ కూలదోస్తున్నదని ఆగ్రహం వ్యక్తంచేశారు. ఈడీ లేకుంటే పలు రాష్ట్రాల్లో బీజేపీ ప్రభుత్వాలే కూలిపోతాయని చెప్పారు. ఈడీ ఇంకా తమ దాకా రాలేదని, వచ్చినా ఆశ్చర్యపోయేదేమీ లేదని అన్నారు. ఆరెస్సెస్‌ను 1948లో నిషేధించిన అప్పటి కేంద్ర హోంశాఖ మంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్‌ను బీజేపీ తమ మనిషిగా ప్రచారం చేసుకోవడం సిగ్గుచేటని చెప్పారు.


# ఆహ్వానం

వార్త మిర్రర్ తెలుగు దినపత్రిక

వార్త మిర్రర్ తెలుగు డిజిటల్ పత్రికలో పనిచేయడానికి జిల్లా స్టాఫ్ రిపోర్టర్లు కావలెను. ఉమ్మడి జిల్లా కేంద్రాల వారిగా స్టాఫ్ రిపోర్టర్ల నియామకం జరుగుతుంది. అనుభవం, అర్హత బట్టి వేతనం ఉంటుంది. మండల కేంద్రాలలో పనిచేయడానికి కంట్రీ బ్యూటర్లు కావలెను. ఆసక్తి ఉన్నవారు.

సంప్రదించండి

ఉప్పల వెంకటేష్, నెట్ వర్క్ ఇంచార్జి

919949222450


# నాన్నలాగే నన్ను కూడా కుట్ర చేసి చంపుతారేమో?

**వైఎస్సార్‌టీపీ అధ్యక్షురాలు షర్మిల.. బేడీలు చూపుతూ దమ్ముంటే అరెస్టు చేయాలని సవాల్**



మహబూబ్‌నగర్ : 'దివంగత ముఖ్యమంత్రి వైఎస్సార్‌ను కుట్ర చేసి చంపారు. నన్ను కూడా అలాగే చంపుతారేమో.. కానీ నా ఊపిరి ఉన్నంత వరకు ప్రజల నుంచి వేరు చేయడం ఎవరి తరం కాదు' అంటూ వైఎస్సార్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల సంచలన వ్యాఖ్యలు చేశారు. సీఎం, మంత్రులు, ఎమ్మెల్యేల అవినీతిపై మాట్లాడకుండా తన గొంతు నొక్కుతున్నారని ధ్వజమెత్తారు. 'గుర్తుంచుకోండి కేసీఆర్... నా పేరు షర్మిల, వైఎస్సార్ బిడ్డని, ఈ బేడీలంటే నాకు భయమా, ఈ బేడీలు నన్ను ఆపుతాయా, మీకు దమ్ముందా, నన్ను అరెస్ట్ చేస్తారా? నన్ను అరెస్ట్ చేయండి' అని బేడీలు చూపుతూ సవాల్ విసిరారు. ఆమె చేపట్టిన ప్రజాప్రస్థానం పాదయాత్ర ఆదివారం మహబూబ్‌నగర్ జిల్లా బాలానగర్ మండలం మోదంపల్లి, పెద్దరేవల్లి, బోడగుట్టతండా, గౌతాపూర్, బాలానగర్, మోతీఘనపూర్‌లలో కొనసాగింది. ఈ సందర్భంగా జిల్లెలగడ్డ తండా వద్ద ఆమె మీడియాతో మాట్లాడారు. 'మీ పోలీసులను పంపించండి.. కేసులు పెట్టారు కదా. కంప్లైంట్లు చేశారు కదా, నేను రెడీ, మీరు రెడీయా..' అన్నారు. మీకు పోలీసులుంటే, నాకు ప్రజలున్నారు. నాకు బేడీలంటే భయంలేదు. నేను జనంలో ఉన్నానని, జనం కోసమే పాదయాత్ర చేస్తున్నానని ఆమె చెప్పారు. సమావేశంలో పార్టీ రాష్ట్ర నాయకులు రాంరెడ్డి, ఏపూరి సోమన్న, సత్యవతి, సరోజ్‌రెడ్డి పాల్గొన్నారు. కాగా, మహబూబ్‌నగర్ జిల్లాలో షర్మిల పాదయాత్ర ముగిసింది. సోమవారం నుంచి రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్‌లో పర్యటించనున్నారు.

## అల్మాస్‌గూడలో శానిటేషన్ సిబ్బందికి బియ్యం గుడ్లు పంపిణీ



బాలాపూర్, వార్త మిర్రర్ : సెప్టెంబర్ 17 తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా అల్మస్ గూడా గ్రామంలో రామిడి శూరకర్ణ రెడ్డి ఆధ్వర్యలో తెలంగాణ విమోచన దినోత్సవాన్ని, భారత ప్రధనమంత్రి నరేంద్ర మోడీగారి జన్మదిన వేడుకలు నిర్వహించారు . ఈ కార్యక్రమంలో మూడో డివిజన్ కార్పొరేటర్ రామిడి మాధురి వీర కర్ణ రెడ్డి పాల్గొన, రామిడి స్వరూప భీంరెడ్డి స్వచ్ఛంద సంస్థ ద్వారా శానిటేషన్ సిబ్బందికి బియ్యం, కోడిగుడ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రామిడి శుర కర్ణ రెడ్డి మాట్లాడుతూ సర్దార్ వల్లభాయ్ పటేల్ మనకు నిజాం నిరంకుశ పాలన నుంచి విముక్తి కల్పించారని అన్నారు. అలాగే కెసిఆర్ అధికారంలోకి రాకముందు విమోచన దినోత్సవం జరపాలని అప్పటి ప్రభుత్వాలను ప్రశ్నించారు. కేసీఆర్ అధికారంలోకి వచ్చినాక మాత్రం విమోచన దినోత్సవాన్ని 8 సంవత్సరాలు నుంచి ఎంఐఎం పార్టీకి భయపడి జరపలేదు.కేంద్ర ప్రభుత్వం విమోచన దినోత్సవం జరుపుతోందని తెలుసుకొని జాతీయ సమైక్యత పేరుతో తెలంగాణ చరిత్రను వక్రీకరించి విధంగా జరుపుతున్నారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు శివరాం రెడ్డి, మహేందర్ రెడ్డి ,శ్రీధర్ నాయక్ ,రమేష్ , అడికే రవితేజ సంతోష్, శానిటేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..

## జాతీయ జెండా ఎగరవేసిన కార్పొరేటర్ అనిల్ యాదవ్



బాలాపూర్, వార్త మిర్రర్ : తెలంగాణ జాతీయ సమైఖ్యత వజ్రోత్సవాలలో భాగంగ ఈరోజు మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 16వ వార్డు డివిజన్ లోని దీనదయాల్ నగర్ మండల ప్రాథమిక పాఠశాలలో, పాశ్ కాలని అంగన్వాడీ కేంద్రంలో జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ ఎనుగుల అనిల్ కుమార్ యాదవ్ పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ 1947 ఆగస్టు 15 భారత దేశానికి స్వాతంత్రం వచ్చిన తరువాత తెలంగాణాకు 1948 సెప్టెంబర్ 17 న స్వాతంత్ర్యం వచ్చినదని అన్నారు. స్కూల్ హెడ్మాస్టర్ అరుణ, అంగన్వాడీ టిచర్ రూపా, పాఠశాల విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు, పాశ్ కాలనివాసులు పాల్గొన్నారు



## తెరస పార్టీ రాష్ట్ర నాయకులు గోలి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో బర్కం గణేష్ పుట్టినరోజు వేడుకలు

వార్త మిర్రర్ న్యూస్ సెప్టెంబర్ 18 కల్వకుర్తి : కల్వకుర్తి నియోజకవర్గం వెల్దండ మండలం రాగయి పల్లి గ్రామంలో ఘనంగా జి ఎస్ ఆర్ యువసేన నాయకుడు బర్కం గణేష్ జన్మదిన వేడుకలు రాఘయిపల్లి గ్రామంలో గోలి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో బర్కం గణేష్ జన్మదిన వేడుకలు నిర్వహించారు అనంతరం కేక్ కటింగ్ చేయించి, శాలువాతో సర్కరించారు వారితో పాటు పెద్దాపూర్ సర్పంచ్ గోరటి శ్రీనివాస్, సింగిల్ విండో డైరెక్టర్ నాగులు నాయక్, ఏఎంసి డైరెక్టర్ సురమల్ల సుభాష్, తలకొండ పల్లి టిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ చందు రెడ్డి,అమనగల్లు రైతు సంగం అధ్యక్షుడు రూపం వెంకట్ రెడ్డి,రాఘయుపల్లి గ్రామ పార్టీ అధ్యక్షుడు కొండల్, చుక్కపూర్ వార్డ్ మెంబర్ అహ్మద్,అమనగల్లు టి ఆర్ ఎస్ మున్సిపాలిటీ కార్యదర్శి వడ్డెమోని శివకుమార్, సతీష్, సుమన్ నాయక్, గణేష్ నాయక్,చింటూ,గిరి,గణేష్ తదితరులు పాల్గొన్నారు




## గీత కార్మిక సంఘం మండల కమిటీ సమావేశం

చిట్యాల వార్త మిర్రర్: తెలంగాణ కల్లు గీత కార్మిక సంఘం నల్లగొండ జిల్లా 2వ మహాసభలను జయప్రధం చేయాలని ఆ సంఘం రాష్ట్ర కార్యదర్శి యం వి రమణ విజ్ఞప్తి చేశారు. చిట్యాల మండలం కేంద్రంలో ని స్థానిక మేకల లింగయ్య స్మారక భవనం లో జరిగిన కల్లు గీత కార్మిక సంఘం మండల కమిటీ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు .కల్లు లోని పోషకాలను,ఔషధ గుణాలు ప్రభుత్వమే ప్రచారం చేసి మార్కెట్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు .రాష్ట్ర కల్లు గీత కార్పొరేషన్ కు ప్రభుత్వం తగిన బడ్జెట్ కేటాయించాలని కోరారు. సంఘం జిల్లా అధ్యక్షులు కొండ వెంకన్న అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో గీత కార్మిక సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు పామనుగుల్ల అచ్చాలు,ఉపాధ్యక్షులు ఉప్పల గోపాల్ ,వివిధ ప్రజా సంఘాల నాయకులు జిట్ట నగేష్ ,యన్ శేఖర్,కల్లూరి కుమార స్వామి,గునగంటి క్రిష్ణయ్య,బూరుగు శ్రీను తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణ రాష్ట్ర మహిళ రెండవ కార్యవర్గ సమావేశం ప్రారంభించిన రాష్ట్ర మహిళా సగర సంఘం అధ్యక్షురాలు పెద్దబూది మహేశ్వరి సగర

యాదాద్రి వార్త మిర్రర్ : తెలంగాణ రాష్ట్ర మహిళా సగర సంఘం కార్యవర్గ సమావేశం ప్రారంభమైంది ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా సగర సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సగర సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు మురళీకృష్ణ సగర హాజరయ్యారు కార్యవర్గ సమావేశంలో. రాష్ట్ర సగర మహిళల లని చైతన్య పరుస్తూ మును ముందు చేయాల్సిన వంటి కార్యక్రమాలని రూపుదిద్దుకోవాలని అన్నారు. ప్రభుత్వంపై ఒత్తిడి చేసి సగరులకు రావలసిన వనరులని తెచ్చుకోవాలని సమావేశంలో చర్చించుకున్నారు. ప్రధాన కార్యదర్శి. స్రవంతి సగర, కోశాధికారి పల్లవి సగర, రాష్ట్ర మహిళా కమిటీ సలహాదారులు సుమనలత సగం, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు శ్రీమతి విజయలక్ష్మి సగర, ఆస్కాని చంద్రకళా సగర, సరిత సగర జయమ్మ సగర , రాష్ట్ర సంయుక్త కార్యదర్శిలు చిలుక జ్యోతి సగర కర్రి కోటేశ్వరరావు సగర అనిశెట్టి. రజిని సగర రాష్ట్ర ప్రచార కార్యదర్శి లావణ్య శ్రీరామ్ సగర పాల్గొన్నారు.

## తెలంగాణ అమరవీరుల చిత్రపటాలతో నిరసన తెలిపిన బిజెపి నాయకులు

చిట్యాల వార్తా మిర్రర్: చిట్యాల మున్సిపల్ పరిధిలో బిజెపి నాయకులు నిరసన వ్యక్తం చేస్తూ 17 సెప్టెంబర్ సందర్భముగా తెలంగాణ విమోచన దినోత్సవం జరిపేది పోయి హైదరాబాద్ లో సమైక్య దినోత్సవాన్ని జరిపిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సీఎం కెసిఆర్ 1948 లో తెలంగాణ పోరాటంలో గుండ్రంపల్లి,బైరాన్ పల్లి లాంటి ప్రాంతాల్లో అమరులైన పోరాట యోధుల వీరగాధలను , రజాకార్ల ఆగడాల చరిత్ర విశ్రమించి ఎంఐఎం సంతుష్టి కరణ చేసిన కెసిఆర్ కు వ్యతరేకంగా నేడు చిట్యాల పట్టణ కేంద్రంలో బీజేపీ పట్టణ అధ్యక్షులు కూరెళ్ల శ్రీను ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జి లతో , నల్ల కండువాలతో , తెలంగాణ అమర వీరుల చిత్ర పటాలతో నిరసన తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీజేపీ పట్టణ ప్రధాన కార్యదర్శి గంజి గోవర్ధన్, ఉపాధ్యక్షుడు పాల రవివర్మ,కిసాన్ మూర్చ జిల్లా కార్యదర్శి కన్నెబోయిన మహాళింగం,శక్తి కేంద్రం ఇంచార్జ్ ఇధుల మల్లేష్, బీజేవైఎం టౌన్ ఉపాధ్యక్షులు సుకేష్ , టౌన్ దళిత మోర్చా జనరల్ సెక్రెటరీ జిట్టా విష్ణు. సీనియర్ నాయకులు చిక్కిల మెట్ల అశోక్,సుంచు రవి,పాల శివ.చింటు ,అభినవ్ తదితరులు పాల్గొన్నారు.



## గిరిజన రిజర్వేషన్ల పెంపు నిర్ణయం ఓ..చారిత్రాత్మక నిర్ణయం

### దేవరకొండ శాసన సభ్యులురమావత్ రవీంద్రకుమార్



దేవరకొండ సెప్టెంబర్ 18 వార్త మిర్రర్ : గిరిజన రిజర్వేషన్ల పెంపు నిర్ణయం ఓ..చారిత్రాత్మక నిర్ణయం అని దేవరకొండ శాసన సభ్యులు, టిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు.ఆదివారం దేవరకొండ పట్టణంలోని బస్ స్టాండ్ వద్ద రిజర్వేషన్ పెంపు ప్రకటనపై హర్షం గిరిజనుల చిరకాల కోరికైన 10శాతం రిజర్వేషన్ పెంచుతూ 10 రోజుల్లో జీఓ జారీ చేస్తానని సీఎం కేసీఆర్ ప్రకటించడం పట్ల ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్ర పటానికి ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ పాలభిషేకం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...... 2017 సంవత్సరంలో తెలంగాణ ప్రభుత్వం గిరిజనులకు 10 శాతం రిజర్వేషన్ పెంచాలని అసంబ్లీలో తీర్మానం చేసి పంపించిన కేంద్ర ప్రభుత్వం ఆమోదించలేదన్నారు..ఇప్పటికైనా మా గిరిజనుల 10 శాతం రిజర్వేషన్ బిల్లును కేంద్రం ఆమోదించాలని ఆయన డిమాండ్ చేశారు. హైదరాబాద్ నడి బొడ్డులో సేవాలాల్ బంజారా భవన్ నిర్మాణం చేసి ప్రాంభించుకోవడం శుభ పరిణామమన్నారు.గిరిజన రిజర్వేషన్ పది శాతం పెంపు, త్వరలోనే గిరిజన బంధు,పోడు భూముల సమస్య పరిష్కారం చేయడం జరుగుతుంది అని ఆయన తెలిపారు.దళితబంధు తరహాలో గిరిజన బంధు అమలు చేస్తానని ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటించడంతో గిరిజనుల జీవితాల్లో సరికొత్త అభివృద్ధి వెలుగులు నింపడం జరుగుతుంది అని ఆయన తెలిపారు.వచ్చే ఎన్నికల్లో మా గిరిజనులు గౌరవ సీఎంకి పట్టం కట్టడం ఖాయం అని ఆయన తెలిపారు.ప్రతి ఒక్క గిరిజనుడు ముఖ్యమంత్రి కేసీఆర్ కి రుణపడి ఉంటారు అని ఆయన తెలిపారు.గిరిజనుల ఆకాంక్షలను నెరవేర్చిన..మరిన్ని వరాలు ప్రసాదించిన ముఖ్యమంత్రి కేసీఆర్ కి పాదాభివందనం అని ఆయన తెలిపారు.గిరిజనుల పట్ల కేసీఆర్ మరో సేవాలాల్ మహరాజ్ అని ఆయన కొనియాడారు.కేంద్ర ప్రభుత్వం గిరిజనుల రిజర్వేషన్ బిల్లుకు వెంటనే ఆమోదం తెలుపాలి అని ఆయన అన్నారు.గిరిజన తండాలను గ్రామ పంచాయతీలను చేసిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ ది అని ఆయన గుర్తు చేశారు.గిరిజనులు సాగు చేసుకుంటున్న పోడు భూములకు పట్టాలిచ్చి వాటికి రైతు బంధు వర్తించేలా చేస్తానని ప్రకటించడం గొప్ప విషయమన్నారు. ఉక్కు కర్మాగారం, ట్రైబల్ యూనివర్సిటీ ఏర్పాటు పై కేంద్రంపై ఒత్తిడి తెస్తామనడం గిరిజనులపై సీఎం కేసీఆర్ కు ఉన్న దార్శనికతకు నిదర్శనమన్నారు.సద్గురు శ్రీ సంత్ సేవాలాల్ మహరాజ్ జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అల్లంపల్లి నర్సింహ,ఎంపీపీ నల్లగసు జాన్ యాదవ్,వైస్ చైర్మన్ రహత్ అలీ,టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు హన్మంత్ వెంకటేష్ గౌడ్,సర్పంచుల ఫోరం అధ్యక్షుడు నేనావత్ శ్రీను నాయక్,టిఆర్ఎస్వీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వేముల రాజు,వాడిత్య దేవేందర్,పొన్నబోయిన సైదులు,కేతవత్ లక్ష్మణ్ నాయక్,బోడ్డుపల్లి కృష్ణ,వాడిత్య డిప్ల,రమావత్ ఉమెందర్,రమావత్ తూలిసిరామ్,సర్య నాయక్,పాత్లవత్ లక్ష్మణ్ నాయక్,పొట్ట మధు,పాత్లవత్ దాస్రు నాయక్,అర్జున్, రమావత్ నర్సింహ,నేనావత్ కళ్యాణ్,లక్ష్మణ్,జబ్బార్,శ్రీను,శంకర్ నాయక్,ధరమ్ సింగ్ పాల్గొన్నారు.

## తెలంగాణ ప్రజానీకానికి కెసిఆర్ క్షమాపణ చెప్పాలి

### బీజేపీ రాష్ట్ర నాయకులు లాలు నాయక్



చందంపేట సెప్టెంబర్ 18 వార్త మిర్రర్ : భారతీయ జనతా పార్టీ ఉమ్మడి చందంపేట (చందంపేట & నేరేడుగొమ్ము) మండల అధ్యక్షులు పాత్లావత్ ఆంజనేయులు, కేతావత్ బహుదూర్ సింగ్ ఆధ్వర్యంలో ఆదివారం పోలేపల్లి స్టేజ్ వద్ద నిన్న తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి తీరుకు వ్యతిరేకంగా బిజెపి రాష్ట్ర అధ్యక్షులు,కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్ పిలుపు మేరకు నల్ల బ్యాడ్జి లతో చాకలి ఐలమ్మ, దొడ్డు కొమురయ్య తెలంగాణ పోరాట వీరుల చిత్రపటాలతో రాష్ట్ర ముఖ్యమంత్రికి వ్యతిరేకంగా నిరసన తెలియజేయాడం జరిగింది.నిన్న జరిగిన సభలో ఒక్క త్యాగమూర్తులను స్మరించకుండా ఎంతోమంది ప్రాణాలను,మానాలను హింసించిన నిజాం ను ఒక్క మాట కూడా అనకుండా ఎంఐఎం పార్టీకి తల వంచినటువంటి కెసిఆర్ తెలంగాణ ప్రజానీకానికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తూ నిరసన తెలియజేయడం జరిగింది..ఈ కార్యక్రమంలో లాలునాయక్ మాట్లాడుతూ తెలంగాణ రాకముందు ఉద్యమంలో ఎన్నో ప్రగల్భాలు పలికిన కెసిఆర్ విమోచన దినోత్సవంను,సమైక్యత దినోత్సవం గా జరుపుతూ ఎందరో సాయుధ పోరాటం చేసిన మహానుభావులను విస్మరించడం సిగ్గుచేటు అని, కేవలం ఎమ్ఐఎం పార్టీ మెప్పు పొందడం కోసం తెలంగాణ ప్రజానీకానికి మోసం చేస్తున్న కెసిఆర్ బేశరుతుగా క్షమాపణ చెప్పాలి అన్నారు.. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యుడు బోడ శ్రీశైలం, రాష్ట్ర ఎస్సీ మోర్చా కార్యవర్గ సభ్యులు కొమ్ము వెంకటయ్య, ప్రధాన కార్యదర్శి నగిల్ల అంజి, ఓబీసీ మోర్చ అధ్యక్షుడు వినోద చారి, యువమోర్చ ప్రధాన కార్యదర్శి శివ, ఓబీసీ మాజీ కార్యదర్శి పగిల్ల నవీన్, నియోజకవర్గం నాయకులు రెడ్డి అంజి, రెడ్డి పవన్, అబ్బనవోని వినోద్, పగిళ్ళ శివ, రఘు, రవి, గౌరీ, తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు..

## ఉపఎన్నిక గెలుపును సోనియా గాంధీకి బహుమతిగా ఇవ్వాలి

### జనక్ ప్రసాద్ బాజ్ పాయ్

చౌటుప్పల్ వార్త మిర్రర్: మునుగోడు ఉప ఎన్నికల్లో భాగంగా లక్కారం గ్రామము7,8 వార్డు లలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించనైనది ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథి ఐ ఎన్ టి యు సి రాష్ట్ర నాయకులు జనక్ ప్రసాద్ బాజ్ పాయ్ బూత్ నెంబర్ 50,51 ల ఇంచార్జ్ గా విచ్చేసి గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ పటిష్టంగా ఉండాలంటే కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధి పనులను గడపగడపకు చేరవేసి ప్రతి కార్యకర్తకు భరోసానివ్వాలి కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల తీరును ఎండగడుతూ రేపు రాబోయే రోజుల్లో కేంద్రంలో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని అన్నారు,ప్రతి ఒక్కకార్యకర్త సైనికుడిలా పనిచేసి ఈ మునుగోడు ఉప ఎన్నికల్లో అభ్యర్థి పాల్వాయి స్రవంతి రెడ్డి ని అత్యధిక మెజార్టీతో గెలిపించి సోనియా గాంధీ కి కానుకగా ఇవ్వాలని అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు లందగిరి భీమయ్య,సమన్వయ సభ్యులు కమిటీ సభ్యులు పాశం కృష్ణ,పాశం ప్రభాకర్,లందగిరి రాములు,ఆకుల యాదిరెడ్డి,గొడుగు లక్ష్మయ్య,7,8 వార్డు అధ్యక్షులు లందగిరి యాదయ్య,దేశట్ల బిక్షపతి,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గుండెబోయిన లింగస్వామి,ఎర్ర శంకర్,పాశం శ్రీను,బద్రి బాలరాజ్,గోపనబోయిన నరసింహ, పాశం చక్రవర్తి,అంకూరి భాస్కర్,మన్యం శంకర్,రేఖ మల్లేశం, దంటిక లింగస్వామి,పాశం వెంకటేశం,వర్ధ శ్రీనివాస్,ఎస్.కె అమీర్,ఎర్ర అజయ్,లందగిరి కృష్ణ,పెట్టగల శంకర్,బాలగోని సైదులు తదితరులు పాల్గొన్నారు





## మునుగోడు ఉప ఎన్నికల పరిస్థితులపై పార్టీ అధినేత వైయస్ షర్మిలమ్మతో వివరిస్తున్న మునుగోడు అసెంబ్లీ కోఆర్డినేటర్ ఎండి రహీం షరీఫ్

యాదాద్రి వార్త మిర్రర్ : ప్రజా ప్రస్థానం పాదయాత్రలో వైయస్సార్ తెలంగాణ పార్టీ అధినేత వైయస్ షర్మిల పాదయాత్రలో పాల్గొని మునుగోడు ఉప ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ బిజెపి పార్టీ. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను ప్రకటించిందని వామపక్షాలు టిఆర్ఎస్ కు మద్దతిస్తున్నాయని వైయస్సార్ తెలంగాణ పార్టీలో అభిమానులు పార్టీలో చేరుతున్నారని ఇకముందు కూడా భారీ చేరికలు మన పార్టీలో ఉంటాయని మునుగోడు నియోజకవర్గంలో మన పార్టీ అభ్యర్థిని ప్రకటిస్తే వైయస్ అభిమానులు మన వెంటే ఉంటారని మన గెలుపు తథ్యమని షర్మిలతో చెప్పారు రహీం షరీఫ్. మునుగోడు అసెంబ్లీ కోఆర్డినేటర్



## రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కుటుంబాన్ని పరామర్శించి వారికి సహాయం అందించిన తెరసా పార్టీ రాష్ట్ర నాయకులు గోలి శ్రీనివాస్‌రెడ్డి

వార్త మిర్రర్ న్యూస్ సెప్టెంబర్ 18 వెల్దండ : నాగర్ కర్నూల్ డిస్టిక్ వెల్దండ మండలం పెద్దాపూర్ గ్రామంలో బాధిత కుటుంబానికి గోలి శ్రీనివాస్ రెడ్డి ఆర్థిక సహాయం మండల పరిధిలోని పెద్దాపూర్ గ్రామానికి చెందిన కేషమల్ల రాములు అనే వ్యక్తి ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతిచెందాడు. బాధిత కుటుంబాన్ని టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గోలి శ్రీనివాసరెడ్డి ఆదివారం పరామర్శించాడు. మృతుని భార్య సుశీలకు రూ.5 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. కుటుంబ సభ్యులకు సానుభూతి తెలియపరచి, అండగా ఉంటాను భరోసా కల్పించారు. ఆయన వెంట పెద్దాపూర్ గ్రామ సర్పంచ్ గోరటి శ్రీనివాస్, సింగిల్ విండో డైరెక్టర్ నాగులు నాయక్, నారాయణపూర్ సర్పంచ్ అంజి నాయక్, నాయకులు రాజశేఖర్, రాయకంటి గిరి, మాడుగుల వెంకటయ్య, బిక్షపతి, కొండల్ తదితరులు ఉన్నారు



## చిన్నారులను ఆశీర్వదించిన సర్పంచ్ గోదాదేవి ఎగిరిశెట్టి సత్యం

వార్త మిర్రర్ న్యూస్ సెప్టెంబర్ 18 : రంగారెడ్డి జిల్లా ఆమనగల్ మున్సిపాలిటీ ఆర్ కొత్తపల్లి గ్రామపంచాయతీలో గ్రామ సర్పంచ్ ఎగిరిశెట్టి గోదాదేవిసత్యం ఆకుతోటపల్లి సింగం శీనయ్య ఫంక్షన్ హాల్ లో హాజరై బైండ్ల శ్రీశైలం కూతురు, కుమారుడి యొక్క పుట్టు పంచల నూతన వస్త్రాలంకరణ కార్యక్రమంలో పాల్గొనీ చిన్నారులను ఆశీర్వదించడం జరిగింది.సర్పంచ్ తో పాటు ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు తదితరులు పాల్గొన్నారు



## చిన్న కుమారుడు ఆశీర్వదించిన రాష్ట్ర నాయకులు గొలి శ్రీనివాస్ రెడ్డి

వార్త మిర్రర్ న్యూస్ సెప్టెంబర్ 18 మాడుగుల : రంగారెడ్డి జిల్లా మాడ్గుల మండలం టి ఆర్ ఎస్ యూత్ వింగ్ ప్రసిడెంట్ నాగిళ్ళ మహేష్ కుమారుని మొదటి జన్మదిన వేడుకకు హాజరై ఆశీర్వదించిన తెరాస రాష్ట్ర నాయకులు గోళి శ్రీనివాస్ రెడ్డి ఈ కార్యక్రమంలో నాగిళ్ళ సర్పంచ్ రమేష్ రెడ్డి, కడ్తాల్ జడ్పిటిసి దశరథ్ నాయక్,నారాయణ పూర్ సర్పంచ్ అంజి నాయక్,సింగిల్ విండో డైరెక్టర్ నాగులు నాయక్, ఆమనగల్లు మార్కెట్ కమిటీ డైరెక్టర్ సురమల్ల సుభాష్,చంద్ర శేఖర్ రెడ్డి,రూపం వెంకట్ రెడ్డి,అహ్మద్, వడ్డెమోని శివకుమార్, సతీష్, శేఖర్,సుమన్, ఆదివాసీ, గిరి,గణేష్ తదితరులు పాల్గొన్నారు



## ఆలిండియా ఐఎన్‌టియుసి నాయకులకు ఘన సన్మానం

చౌటుప్పల్ వార్త మిర్రర్ : చౌటుప్పల మున్సిపల్ కేంద్రంలోని లక్కారంలో మునుగోడు ఉపఎన్నిక ప్రచారంలో భాగంగా ఎన్నికల ఇన్చార్జిగా లక్కారంలోని కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిథులుగా హాజరైన జనక్ ప్రసాద్ బాజ్ పాయి ఆల్ ఇండియా ఐ ఎన్ టి యు సి జనరల్ సెక్రటరీ (సింగరేణి కాలరీస్ కార్మిక సంఘం) సెక్రటరీ జనరల్ మరియు ఆర్ డి చంద్రశేఖర్ రాష్ట్ర ఐ ఎన్ టి యు సి సెక్రటరీలకు స్థానిక కార్మిక నాయకులు బోయ రామ చందర్ రాష్ట్ర ఐ ఎన్ టి సి ఆర్గనైజింగ్ సెక్రటరీ ఘనంగా సన్మానించారు



## భారత్ తోడోయాత్ర 11వ రోజు రాష్ట్ర మహిళ సర్పంచుల ఫోరం అధ్యక్షురాలు జూలూరి ధనలక్ష్మి బాలనారాయణ గౌడ్

దేవరకొండ సెప్టెంబర్ 18 వార్త మిర్రర్ : పదకొండోవ రోజు కొనసాగుతున్న భారత్ జూడో యాత్ర లో, సర్పంచ్ రాష్ట్ర సర్పంచ్ ల ఫోరమ్ మహిళా అధ్యక్షురాలు, స్టేట్ యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ జూలూరి ధనలక్ష్మి బాల్ నారాయణా గౌడ్ పుతియకవు జంక్షన్ తిరువనంతపురం కేరళ నుండి మొదలు పెట్టి చేప్పడ్ తిరువనంతపురం,కేరళ వరకు కొనసాగుతుంది ఆదివారం రాత్రికి ఎన్టీపీసీ గ్రౌండ్ హరిపడ్ కేరళ లో బసచేస్తారు.



## మైసిరెడ్డిపల్లి కాంగ్రెస్ నాయకులు మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్ ఆధ్వర్యంలో బిజెపిలో చేరిక

యాదాద్రి వార్త మిర్రర్ : ఆలేరు మండలం మైసిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు బిందెల బాబు తుంగని శంకర్ ఉట్ల మహేందర్ వీరి అనుచరులు బిజెపిలో చేరారు మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్ వారికి బిజెపి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు గుంటి నరసింహ యాదవ్ మోటి వెంకటేష్ తిరుమల కృష్ణ గౌడ్ బోయిన్పల్లి రమేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు

# తెలుగుపల్లి పత్తి కార్మికుల అవగాహన సదస్సు




దేవరకొండ సెప్టెంబర్ 18 వార్త మిర్రర్ : ఐఎల్ఓ తెలుగుపల్లి గ్రామ పత్తి కార్మికుల అవగాహన సదస్సు జరిగింది.ఈ సదస్సు గ్రామ కోఆర్డినేటర్ గారా వెంకటేష్ అధ్యక్షతన జరిగింది. ఈ సదస్సుకు ఐఎల్ఓ మండల కోఆర్డినేటర్ నూనె రామస్వామి, గ్రామ సర్పంచి దగ్గు యాదయ్య ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడుతూ ప్రపంచంలో భారతదేశం 25% పత్తి ఉత్పత్తి చేస్తున్నారు ప్రధాన వానించే పంటగా ప్రపంచ వ్యాప్తంగా పత్తి ఉత్పత్తి ప్రక్రియ వివిధ రకాలుగా భారీ అధిక యంత్రాల మొదకుని చిన్న కమతోల ద్వారా పత్తి ఉత్పత్తి చేయడం జరుగుతుంది ప్రపంచంలో 25 కోట్లపైగా కార్మికులు ఈ రంగంపై ఆధారపడి జీవిస్తున్నారు భారత దేశంలో ప్రతి దాదాపు 5.8 కోట్ల మంది రైతులు చిన్న మధ్యతర మరియు 10 కోట్ల మంది గ్రామీణ కార్మికులు ఈ పంటపై ఆధారపడి జీవిస్తున్నారు తెలంగాణలో ఉత్పత్తి 14% గా ఉంది తెలంగాణ రాష్ట్రం గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు కల్పించాలని ప్రతిపంట ముఖ్యపాత్ర పోషిస్తుంది.ఖరీఫ్ సీజన్ జూన్ నుండి డిసెంబర్ డిసెంబర్ నుండి మార్చి వరకు నీటి వనల కింద పండిస్తున్నారు. దీనివల్ల గ్రామీణ కార్మికుల ఆదాయం పొందు పేదరిక నిర్మూల తో పాటు వారి పిల్లల చదువులు ఆరోగ్య సామాజిక అభివృద్ధి చెందుతున్నారు.ప్రకృతి వైపరీత్యాలు అతివృష్టి అనావృష్టి దళారులవ్యవస్థ గుప్పెట్లో రైతులు తక్కువ ధరకు అమ్ముతున్నారు పత్తి ఉత్పత్తిలో భాగస్వాములైన సన్న మధ్యతరగతి రైతులకు వ్యవసాయకులకు సామాజిక బాధ్యత కార్మిక చట్టాలు అమలుకు ఐఎల్ఓ కృషి చేస్తుందని 14 సంవత్సరాలలోపు బాల కార్మికులను పని ప్రదేశంలో నిషేధించడం బాల కార్మికులందరిని బడిలో చేర్పించి అవగాహన కల్పించడం వలస కార్మికులకు రక్షణ చట్టం పని భద్రత పని ప్రదేశంలో కనీస సౌకర్యాలు కల్పించిన తదితర డిమాండ్లను ప్రభుత్వం ముందరించడానికి ఏఐటియుసి, ఐఎల్ఓ కృషి చేస్తుందని వారన్నారు. ఈ సదస్సులో మాజీ ఎంపిటిసి ఏకుల వెంకటయ్య,మాజీ గ్రామ ఉపసర్పంచ్ చాట్ల రాములు, వార్డ్ మెంబర్ మైనంపల్లి ప్రవీణ్, మాజీ వార్డ్ మెంబర్ విద్యా కమిటీ వైస్ చైర్మన్ లింగమయ్య,విబికే గ్యార వెంకటేష్, ఏపూరి బాలయ్య,జల్లెల నరసింహ, ముచ్చపోతు లక్ష్మమ్మ,నిమ్మరాసు పద్మమ్మ, నూనె పద్మమ్మ ,యాదమ్మ తదితర కార్మికులు పాల్గొన్నారు..

# సంక్షేమ పథకాలను జర్నలిస్టులు సద్వినియోగం చేసుకోవాలి

**కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద**

**జిల్లా జర్నలిస్టు సంఘం అధ్యక్షులు బాలరాజును సత్కరించిన ఎమ్మెల్యే**



వార్త మిర్రర్ సెప్టెంబర్ 18 కుత్బుల్లాపూర్ : ప్రభుత్వ సంక్షేమ పథకాలను జర్నలిస్టులు సద్వినియోగం చేసుకోవాలని కుత్బుల్లాపూర్ శాసనసభ్యులు కెపి వివేకానంద అన్నారు. తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం మేడ్చల్ జిల్లా నూతన అధ్యక్షులుగా ఎన్నికైన గడ్డమీది బాలరాజు, కుత్లాపూర్ నుంచి జిల్లా కమిటీకి ప్రాతినిధ్యం వహిస్తున్న జర్నలిస్టులు ఆదివారం ఎమ్మెల్యే వివేకానంద ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన నూతన కమిటీ సభ్యులను సత్కరించారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై సుదీర్ఘంగా చర్చించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలలో జర్నలిస్టులను భాగస్వాములను చేయడంలో తాను ముందు ఉంటానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ప్రభుత్వపరంగా జర్నలిస్టుల హక్కుల కోసం తాను ఎప్పుడు చర్చిస్తూనే ఉంటున్నానని స్పష్టం చేశారు. కుత్బుల్లాపూర్ ప్రెస్ క్లబ్ నిర్మాణం వేగవంతంగా చేపట్టాలని సూచించారు. అందుకు కావాల్సిన నిధులను ఎమ్మెల్యే ఫండ్స్ ద్వారా అందిస్తానని మరోమారు స్పష్టం చేశారు. ఆరోగ్య భద్రత,విద్య, నివాస స్థలాలు, డబుల్ బెడ్ రూమ్ ఇల్లు, ప్రభుత్వాలు ఇచ్చే జీవోలను కుత్బుల్లాపూర్ జర్నలిస్టులకు అమలుపరిచేలా పనిచేస్తానని హామీని ఇచ్చారు. పాత్రికేయులకు, ప్రజాప్రతినిధులకు మధ్య సత్సంబంధాలు ఇదేవిధంగా కొనసాగాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు బాలరాజు మాట్లాడుతూ జర్నలిస్టుల సంక్షేమం కోసం ముందుంటానని హామీ ఇచ్చిన ఎమ్మెల్యే వివేకానందకు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు గుంటూరు శేఖర్, కె.వెంకట్, నాగేంద్ర చారి, నరేందర్ రాజు,దయాకర్ రెడ్డి, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కోటగడ్డ శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి పి సాయిబాబా, కోశాధికారి శేషారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రజకులను ఎస్సీ జాబితాలో చేర్చుతామని అసెంబ్లీలో తీర్మానం చేయాలి: టీఆర్ఆర్ఎస్

**మహబూబ్నగర్ వలసల జిల్లాలో యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలి**

**రాష్ట్ర వ్యాప్తంగా 5 అసెంబ్లీ సీట్లు కేటాయించాలి**



వార్త మిర్రర్ సెప్టెంబర్ 18 మహబూబ్నగర్ జిల్లా జడ్చర్ల నియోజకవర్గంలో బాదెపల్లి రజక సంఘం అధ్వర్యంలో పట్టణ అధ్యక్షులు దుర్గం శ్రీనివాస్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశానికి ముఖ్యఅతిథులుగా రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక, రాష్ట్ర ముఖ్యసలహదారులు నడిమింటి శ్రీనివాస్ ,రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆత్మూరి సంజీవ్ రాజ్ ,రాష్ట్ర కో కన్వీనర్ ఇటిక్యాల బండలయ్య హాజరయ్యారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆత్మూరి సంజీవ్ రాజ్ మాట్లాడుతూ దేశాలలో 17 రాష్ట్రాల్లో ఎస్సీలుగా తెలంగాణ రాష్ట్రంలో బీసీలుగా కొనసాగడంతో రాజకీయంగా ఆర్థికంగా సామాజికంగా వెనుకబడ్డారని కావున ప్రభుత్వం దీనిని గుర్తించి అసెంబ్లీలో తీర్మానం చేయాలని వారు డిమాండ్ చేసారు. రాష్ట్ర ముఖ్యసలహదారులు నడిమింటి శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని అన్ని రాజకీయ పార్టీలు రాష్ట్ర వ్యాప్తంగా 5 అసెంబ్లీ సీట్లు కేటాయించాలని కోరారు. జిల్లా అధ్యక్షులు సి.దుర్గేష్,జిల్లా యూత్ అధ్యక్షులు బుద్దారం శివకుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో మహబూబ్నగర్ వలసల జిల్లాగా పేరుంది దానిని నివారించి ప్రతి గ్రామంలో యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరారు. పట్టణ అధ్యక్షులు దుర్గం శ్రీనివాస్ మాట్లాడుతూ రజకులకు డబుల్ బెడ్రూం ఇండ్లు,45 సం.లు నిండిన రజక వృత్తిదారులకు పింఛను ,జీవిత బీమా కల్పించాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. ఈ విలేకరుల సమావేశంలో జిల్లా కార్యదర్శి సిహెచ్. మనోహర్,ముఖ్యసలహదారులు దిద్యాల మల్లేష్, జిల్లా యూత్ ఉపాధ్యక్షులు సందుల మహేష్,పాండు ,కాజ ,వెంకటయ్య, రాములు ,జడ్చర్ల మండల కార్యదర్శి పి.రామస్వామి,పట్టణ గౌరవ అధ్యక్షులు ఎస్. యాదయ్య కార్యదర్శి ఎ.విజయ్ కుమార్, ఉపాధ్యక్షులు పి.సత్యనారాయణ,కోశాధికారి ఎస్.శ్రీనివాస్,యం.వెంకటేష్, ఎ.గోవర్ధన్, జె.రమేష్ ప్రచార కార్యదర్శి డి.కృష్ణ,నాయకులు జె.సతీష్, ఎస్.రాజు , ఎ.రవి ,యం.కృష్ణ, ఆర్ శ్రీనివాస్, కె.సత్యం,కన్నయ్య, సాయి ,కృష్ణ, చెన్నయ్య, చంద్రశేఖర్, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# రైతు గోస బిజెపి భరోసా యాత్ర

**రైతు గోస బిజెపి భరోసా యాత్ర... హామీలే గాని అమలేక్కడ...**

**దళిత బందుకే దిక్కులేదు ఇంకా గిరిజన బంధువు...?**

**తెలంగాణ సీఎం కేసీఆర్ కు అధికారం మీద ఉన్న ఆసక్తి , ప్రజా సమస్యల మీద లేదు**

**బీజేపీ రాష్ట్ర నాయకులు బాబు మోహన్..**

రేగొండ : వార్త మిర్రర్ : రేగొండ మండలంలో బిజెపి పార్టీ మండల అధ్యక్షులు దాసరి తిరుపతిరెడ్డి, రాష్ట్ర అధికార ప్రతినిధి చందుపట్ల కీర్తి రెడ్డి ఆధ్వర్యంలో ప్రజా గోస బీజేపీ భరోసా యాత్ర ప్రారంభమైంది...భరోసా యాత్ర లో బాగంగా చెన్నపురం గ్రామం నుండి బైక్ ర్యాలీని ప్రారంభించారు.. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా బీజేపీ రాష్ట్ర నాయకుడు , మాజీ మంత్రి బాబు మోహన్ హాజరయ్యారు..రేగొండ మండలంలోని పలు గ్రామాల్లో ప్రజా గోస బీజేపీ భరోసా యాత్ర కొనసాగింది..కేంద్రం ఇస్తున్న నిదులను వాడుకుంటున్న రాష్ట్ర ప్రభుత్వం ..ప్రజలకు మాత్రం తప్పుడు విషయాలను ప్రచారం చేస్తుందని విమర్శించారు..ప్రధాని మోడీ ఆదేశాలతో ప్రజా సమస్యలను తెలుసుకోవడానికి గ్రామాలలో పర్యటిస్తూ జెండాను ఆవిష్కరించి ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ...వచ్చే ఎన్నికల్లో కేంద్రంలో , రాష్ట్రంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి రావడం ఖాయమన్నారు.. అదేవిధంగా గత రెండు రోజుల క్రితం ముఖ్యమంత్రికి చంద్రశేఖర్ రావు గిరిజన బంధువు ప్రకటించడం జరిగింది. ఇప్పటికే నియోజకవర్గం లో 100 మందికి ఇచ్చేటువంటి దళిత బంధువుకి దిక్కులేదు కానీ గిరిజన బంధువు ఎలా ప్రకటించారని ఎద్దేవ చేశారు, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము అనేక హామీలు అందించడం జరిగింది ఆ హామీలు ఎక్కడ పోయాయో అర్థం కాని పరిస్థితిలో ప్రజలు ఎదుర్కొంటున్నారని సూచించారు. అదేవిధంగా పుట్టబోయే పిల్లవాడికి



కూడా తలొక్కరికి 1లక్ష 30 వేల అప్పును కేటాయించినటువంటి ముఖ్యమంత్రి గతంలో బంగారు ప్రభుత్వం తీర్చిదిద్దామన్న మాట అవాస్తమని ఇప్పుడు నిరుపేద రాష్ట్రంగా తీర్చిదిద్దినందుకు కంకణం బద్ధులయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. రాబోయే ఎన్నికల్లో తక్షణమే బిజెపి అధికారంలోకి వస్తే రైతులకు ఎలాంటి గోసం ఉండదని వివరించారు. అలాగే గోరుకొత్తపల్లి గ్రామంలో వివిధ పార్టీలు చెందినటువంటి కార్యకర్తలు కీర్తి రెడ్డి సమక్షంలో పార్టీ కండువా కప్పుకోవడం జరిగింది. ఈ యాత్రలో రేగొండ సర్పంచ్ ఏడునుతుల నీశ్రీధర్ రెడ్డి రెడ్డి, జిల్లా నాయకులు వెనంపల్లి పాపన్న, లింగంపల్లి ప్రసాద్ రావు, ఎరుకలి తిరుపతి, సుంకరి మనోహర్ , గాలిఫ్, తూర్పుది మల్లేష్, పెండ్యాల రాజు, గూడ రాకేష్, లక్కర్స్ నరేష్, శ్రీరామ్ సంతోష్, మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణి

కీసర వార్త మిర్రర్ : రామలింగేశ్వర మున్నురు కాపు సంఘం కిసర మండల అధ్యక్షులు చిందం మహేందర్ పటేల్ ఆధ్వర్యంలో ఆదివారం మున్నూరు కాపు విద్యార్థులందరికీ నోట్ బుక్స్ పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో కుల బంధువులు కుల పెద్దలు వేల్పుల శ్రీనివాస్ పటేల్ , తేళ్ల శ్రీధర్ పటేల్ , డాక్టర్ లక్కాకుల సురేష్ పటేల్ , ఏనుగు వెంకటేశ్వర్లు పటేల్ సెక్రెటరీ చెంది శ్రీనివాస పటేల్ , కోశాధికారి పోతంశెట్టి వెంకటేశ్వర్లు పటేల్ , సంద ముత్తన్న పటేల్ , సుంకరి వెంకటేష్ పటేల్ , ఉపాధ్యక్షులు మల్యాల రమేష్ పటేల్ , తోట నరేష్ పటేల్ , చేపూరి సుధాకర్ పటేల్ , ఉప్పు వీరేశం పటేల్ , ఆకుల భాస్కర్ పటేల్ , రాచమల్ల లక్ష్మణ్ పటేల్ , గంద్ర కమలాకర్ పటేల్ , నాయకం రామ్ నరసన్న పటేల్ , అప్పల మహేందర్ పటేల్ మాడిశెట్టి నరేందర్ పటేల్ , రమేష్ పటేల్ , విగ్నేష్ పటేల్ , తాడిచెట్టి రాజయ్య పటేల్ , అయ్యంగార్ రాజు పటేల్ , శ్రీనివాస్ పటేల్ , హనుమల ప్రవీణ్ పటేల్ , పూర్ణ పటేల్ , ఆకుతోట నరేష్ పటేల్ ఆత్మకూరి వెంకటేష్ పటేల్ , నరేందర్ పటేల్ , కరుణాకర్ పటేల్ తదితర మున్నూరు కాపు కుల బాంధవులందరూ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్క కుల సోదరులందరికీ కుల విద్యార్థులందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.





## పంతంగి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సమక్షంలో బిజెపిలో చేరిక

యాదాద్రి వార్త మిర్రర్ : పెద్ద అంబర్పేట్ తార కన్వెన్షన్ హాల్లో నాటి మల్లేష్ ఆధ్వర్యంలో పంతంగి గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు బోయ అంబేద్కర్ అంట శేఖర్ వారి అనుచరులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి చేతుల మీదుగా బిజెపి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు ఈ కార్యక్రమంలో పంతంగి సర్పంచ్ బాతరాజు సత్యం శ్రీనివాసులు బాతరాజు చంద్రశేఖర్ రెడ్డి సాయిలు శ్రీనివాసరావు పాల్గొన్నారు



## పార్లమెంటులో బీసీ బిల్లు పెట్టి చట్టసభల్లో 50% రిజర్వేషన్ కల్పించాలి

**ప్రజా సంగ్రామ యాత్రలో బండి సంజయ్ కు వినతిపత్రం అందజేత**

**గ్రేటర్ హైదరాబాద్ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షులు. నీరడి భూపేష్ సాగర్.**

యాదాద్రి వార్త మిర్రర్ : తెలంగాణ బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ ప్రజా సంగ్రామ యాత్రలో బండి సంజయ్ గారిని కలిసి పార్లమెంటులో బీసీ బిల్లు ప్రవేశపెట్టి చట్టసభల్లో 50% రిజర్వేషన్ కల్పించాలని జనగణనలో కుల గణన చేయాలని గ్రేటర్ హైదరాబాద్ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షులు భూపేష్ సాగర్ వినతి పత్రం అందజేశారు పై డిమాండ్లను బండి సంజయ్ సానుకూలంగా స్పందించారు



## సీఎం రిలీఫ్ ఫండ్ అందజేస్తున్న ఎమ్మెల్సీ

వార్త మిర్రర్ న్యూస్ సెప్టెంబర్ 18 రంగారెడ్డి : రంగారెడ్డి జిల్లా ఎమ్మెల్సీ శ్రీ కశిరెడ్డి నారాయణ రెడ్డి తలకొండపల్లి మండలంకు చెందిన నర్షి రెడ్డికి మంజూరైన 60,000 వెంకటరాల్ పేటకి చెందిన సురేందర్ కు 24,000వెల్దండ మండలం పల్గు తాండకి చెందిన రాం సింగ్ కి 28,000మరియు మౌనికకి 40,000 సీఎం సహాయ నిధి చెక్కులను వివిధ మండలాల ముఖ్య నాయకుల మధ్య అందించారు.



## ఆమంగల్ నూతన ఎస్ఐ గా నియమితులైన సుందరయ్య యాదవ్‌నీ మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది

సెప్టెంబర్ 18 వార్త మిర్రర్ : ఆమంగల్ నూతన ఎస్ఐ గా నియమితులైన సుందరయ్య యాదవ్‌నీ 11వ వార్డు కౌన్సిలర్ బైకనీ శ్రీశైలం యాదవ్ ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించడం జరిగింది ఈ కార్యక్రమంలో తోట గిరి యాదవ్ .. జెనీగల గిరి యాదవ్ దుడ్డు పర్వతాలు యాదవ్ సముద్రాల వెంకటేష్ యాదవ్ బైకని నరసింహ యాదవ్ యాదవ్ శివ యాదవ్ కావటి వెంకటేష్ యాదవ్ నారాయణ యాదవ్ తోట పర్వతాలు యాదవ్ తోట శేఖర్ యాదవ్ ఉప్పల రాములు యాదవ్ మల్లేష్ యాదవ్ తదతరులు పాల్గొన్నారు

## నేడు హుజూర్ నగర్ లో మఠం పల్లి యూత్ కాంగ్రెస్ సమావేశం : కుక్కడపు మహేష్ గౌడ్



హుజూర్ నగర్ కాంగ్రెస్ కార్యాలయం లో సోమవారం మఠం పల్లి మండల యూత్ కాంగ్రెస్ పార్టీ సమావేశం నిర్వహిస్తున్నట్లు నియోజక వర్గ కాంగ్రెస్ యువజన సంఘం అధ్యక్షుడు కుక్కడపు మహేష్ గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు.. ఈ సమావేశం కు మాజీ పి.సి.సి అధ్య క్షుడు ,యం.పి ఉత్తమ్ కుమార్ రెడ్డి ముఖ్య అతిధులుగా విచేస్తున్నారని కాబట్టి మఠం పల్లి మండలం కు చెందిన అన్ని గ్రామాల యువజన సంఘం అధ్యక్ష, కార్యదర్శి ల తో పాటు కమిటీ నాయకులు అందరు రావాలని పిలుపు నిచ్చారు.

## బతుకమ్మ మహెూత్సవాలు

వార్త మిర్రర్ న్యూస్ సెప్టెంబర్ 18 : రంగారెడ్డి జిల్లా ఆమనగల్ మున్సిపాలిటీ పరిధిలో ఈనెల 23 -9-2022 నాడు అమంగల్ స్కూల్ విద్యార్థులతో అంగరంగ వైభవంగా బతుకమ్మ ఉత్సవాలు నిర్వహించనున్నట్లు బతుకమ్మ ఉత్సవ కమిటీ సభ్యులు ఆమనగల్ రాజు డాన్స్ మాస్టర్ ప్రభు శంకర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ రమేష్ నాయక్ తెలిపారు ఈ ఉత్సవంలో బతుకమ్మలతో పెద్ద ఎత్తున హాజరై ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు ఈ బతుకమ్మ ఉత్సవాలలో ముఖ్య అతిథులుగా వివిధ రాజకీయ పార్టీల నాయకులు ప్రజాసంఘాల నాయకులు జానపద కళాకారులు నృత్య కళాకారులు స్కూలు యాజమాన్యాలు అధికారులు హాజరవుతారని బతుకమ్మ ఉత్సవ కమిటీ అధ్యక్షులు డాన్స్ మాస్టర్ ప్రభు శంకర్ తెలిపారు

# హైదరాబాద్‌లో మునుగోడు నియోజకవర్గ ఓటర్లతో ఆత్మీయ సమ్మేళనం

**బారీగా హాజరైన నియోజకవర్గ ఓటర్లు**



చౌటుప్పల్ వార్త మిర్రర్: హైదరాబాద్ తో పాటు జి హెచ్ ఎం సి పరిసర ప్రాంతాలలో నివసించే మునుగోడు నియోజకవర్గానికి చెందిన ప్రజలతో కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో పెద్ద అంబర్ పేట్ తార కన్వెన్షన్ హాల్ లో మునుగోడు నియోజకవర్గ ప్రజల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమం లో గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో నివసించే సుమారు నాలుగు వేల మంది మునుగోడు నియోజకవర్గ ప్రజలు పాల్గొన్నారు. ఉదయం మర్రిగూడెం మండలానికి చెందిన ప్రజలతో మొదలైన ఈరోజు సమావేశం నాంపల్లి,చౌటుప్పల్ మండలాలకు చెందిన ప్రజలతో మద్యాహ్నం వరకు జరిగింది. భోజన విరామం అనంతరం నారాయణపురం,మునుగోడు,చండూరు మండలాలకు చెందిన ప్రజలతో సాయంత్రం వరకు ఈ సమావేశం కొనసాగింది. ప్రతి ఒక్కరూ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తీసుకున్న సాహసోపేత నిర్ణయాన్ని స్వాగతించారు. మీరు రాజీనామా చేసిన తరువాతే ప్రభుత్వం లో కదలిక వచ్చి అభివృద్ధి పనులు జరుగుతున్నాయని...మీరు చేసే ఈరోజు ధర్మ యుద్ధంలో మేము మీ వెంటే నడుస్తామని కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి కి హామీ ఇచ్చారు..

**చౌటుప్పల్ కి చెందిన వ్యక్తులు బీజేపీలో చేరిక.**

చౌటుప్పల్ మండలం అల్లాపురం గ్రామానికి చెందిన వార్డు మెంబర్లు నాయకులు, కార్యకర్తలు వివిధ పార్టీల నుండి కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి సమక్షంలో బీజేపీ లో చేరారు.జీహెచ్ ఎంసి పరిధిలో నివసిస్తున్న మునుగోడు మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన వందలాది మంది,చండూరు మండలం లోని వివిధ గ్రామాలకు చెందిన వందలాది మంది కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి సమక్షంలో బీజేపీ లో చేరారు

## రాహుల్ గాంధీ భారత్ జోడో పాదయాత్రకు సంఘీభావంగా ఆలేరు నియోజకవర్గంలో గ్రామ గ్రామానికి పాదయాత్ర

**ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి బిర్ల. ఐలయ్య**

యాదాద్రి వార్త మిర్రర్ : ఆలేరు నియోజకవర్గ స్థాయి పాదయాత్ర రాహుల్ గాంధీ కన్యాకుమారి నుంచి కాశ్మీర్ వరకు చేపట్టిన భారత్ జోడో పాదయాత్రకు సంఘీభావంగా ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ. బిర్లా ఐలయ్య. చామల కిరణ్ కుమార్ పవన్ ఆధ్వర్యంలో గ్రామ గ్రామానికి పాదయాత్రనీ ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఆలేరు నియోజకవర్గ మండల గ్రామ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు



# గ్రామాల కవులు,కళాకారులు దేశానికి పట్టుకొమ్మలు



వార్త మిర్రర్ న్యూస్ సెప్టెంబర్ 18 కడ్తాల్ : తెలంగాణ జాతీయ సమైక్యత వజ్రోత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్న తెలంగాణ ప్రభుత్వం గ్రామాలలో ఉన్న కవులు,కళాకారులు, కళాపోషకులను ప్రోత్సహిస్తూ సత్కరించడం చాలా సంతోషంగా ఉందని కడ్తాల్ సర్పంచ్ గూడూరు లక్ష్మీనరసింహారెడ్డి అన్నారు. వజ్రోత్సవాలలో భాగంగా ఈరోజు కడ్తాల్ గ్రామపంచాయతీ పరిధిలో ఉన్నటువంటి కవులు, కళాకారులు, కళాపోషకులను గ్రామపంచాయతీ కార్యాలయంలో పాలకమండలి సభ్యులతో కలిసి సత్కరించి ప్రశంసా పత్రాలను అందజేశారు. కవులు, గాయకులు వారి వారి రచనలతో ఉద్యమాలను శాంతియుతంగా ఉవ్వెత్తున నడిపి గొప్ప విజయాలను జయించారని అందులో భాగంగానే నాటి ఉద్యమకారుల పోరాట స్ఫూర్తి నేడు మనం అనుభవిస్తున్న స్వేచ్ఛా స్వాతంత్ర్యమని తెలిపారు. కవులు, కళాకారులను ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవడం కులవృత్తులను ప్రోత్సహించడం శుభ పరిణామమని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి కేసీఆర్ కి, ఎంపీ రాములు కి, స్థానిక శాసనసభ్యులు జైపాల్ యాదవ్ కి, ఎంఎల్సి నారాయణ్ రెడ్డి కి మరియు స్థానిక ప్రజాప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ రంగాలలో ప్రతిభ కనబరిచిన కవులు,కళాకారులు, కళాపోషకులు అదేవిదంగా గ్రామ రైతు కోఆర్డినేటర్ మంగళపల్లి నరసింహ, వార్డు సభ్యులు నాగిళ్ల మల్లయ్య, దోనాదుల మహేష్, నాయకులు క్యామ వెంకటయ్య, గురిగల్ల రామచంద్రయ్య, వాంకడావత్ రామచందర్ నాయక్, మంకీ శీను, మాదారం మహేష్, సురేష్,అశోక్ రెడ్డి తదతరులు పాల్గొన్నారు.

## భ్రమరాంబ యువసేన సంఘం గణనాధుని లడ్డూను మూడు లక్షల 60,000 రూపాయలకు సొంతం చేసుకున్న నల్ల మహిపాల్ రెడ్డి

వార్త మిర్రర్ సెప్టెంబర్ 18 : దుండిగల్ మున్సిపాలిటీ పరిధి భౌరంపేట్ భ్రమరాంబ యువసేన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణనాథుని వద్ద నిర్వహించిన లడ్డు వేలంలో పాల్గొని నవరాత్రులు పూజలు అందుకున్న మహా లడ్డు ప్రసాదంను 3,60,000 రూపాయలకు సొంతం చేసుకున్న నల్ల మహిపాల్ రెడ్డి, ఈ కార్యక్రమంలో దుండిగల్ మున్సిపల్ కౌన్సిలర్లు, శంభోపూర్ కృష్ణ, శ్రీనివాస్ రెడ్డి, మురళి యాదవ్, విష్ణువర్ధన్ రెడ్డి, సురేందర్ రెడ్డి,ధర్మారెడ్డి, ఆకుల బాబు తదితరులు పాల్గొన్నారు , గణనాధుని లడ్డును వేలంలో కైవసం చేసుకున్న నల్ల మహిపాల్ రెడ్డిని పలువురు అభినందిస్తూ శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో భ్రమరాంబ యువసేన సంఘం సభ్యులు, గ్రామ ప్రజలు,భక్తులు పాల్గొన్నారు



## కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు కోలన్ హన్మంత్‌రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్‌లో చేరికలు



వార్త మిర్రర్ సెప్టెంబర్ 18 కుత్బుల్లాపూర్ సర్కిల్ : 129డివిజన్ షాపూర్ నగర్ పరిధిలోని సంజయ్ గాంధీ నగర్ కి చెందిన గురుమూర్తి వారి మిత్ర బృందం రాష్ట్ర వైప్యాలను నిలదీస్తున్న టి.పి.పి.సి.అధ్యక్షులు రేవంత్ రెడ్డి నాయకత్వానికి ఆకర్షితులై నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు కోలన్ హన్మంత్ రెడ్డి సమక్షం లో కాంగ్రెస్ పార్టీ లో చేరారు ఈ కార్యక్రమం లో డిసిసి ఉపాధ్యక్షులు శ్రవణ్ కుమార్ ముదిరాజ్ ,సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఆవిజె జేమ్స్, సిద్దనోల సంజీవ రెడ్డి ,పండరి రావు,శ్రీనివాస్ నేత ,శ్రీధర్ రెడ్డి ,బేకు శ్రీనివాస్ ,శివ పెరిక ,గణేష్, శ్రీనివాస్ చారీ,లాయక్ మరియు డివిజన్ కాంగ్రెస్ నాయకులు ,సంతోష్ ముదిరాజ్ ,శ్రీశైలం యాదవ్ ,సంపంగి వెంకటేష్ ,హనుమంత్ ,అజయ్ ,సునీల్ కుమార్,రహీంఖాన్ ,అసిఫ్,ఖలీమ్,కాంగ్రెస్ నాయకులు యాదమ్మ ,గౌసియా బేగం ,కౌశల్య ,కమల ,లలిత తదితరులు పాల్గొన్నారు..

## బోరంపేట్ గ్రామంలో ఘనంగా శ్రీ విరాట్ విశ్వకర్మ జయంతి వేడుకలు , హెూమం, మహా అన్నదానం

వార్త మిర్రర్ సెప్టెంబర్ 18 : దుండిగల్ మున్సిపాలిటీ పరిధి బౌరంపేట గ్రామంలో భ్రమరాంబిక మల్లికార్జున ఆలయం లో విశ్వకర్మ సంఘం పెద్ద అర్ శంకరాచారి విశ్వకర్మ జెండాను ఆవిష్కరించారు, అనంతరం హెూమాలు చేసి , ప్రత్యేక పూజ కార్యక్రమాల అనంతరం మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు, సంఘ బాధ్యులు మాట్లాడుతూ మనందరం ఐక్యమత్యంతో ఉండి, వచ్చే సంవత్సరం జయంతి వేడుకలను మనం నూతన ఆలయంలో విశ్వకర్మ జయంతిని జరుపుకోవాలని ఆ దేవుని మనసారా వేడుకున్నాము మన సంఘ అభివృద్ధికి పెద్దలు సహకారం ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ విరాట్ విశ్వకర్మ సంఘం ముఖ్య సలహాదారులు బౌరంపేట విశ్వ కర్మ సంగం పెద్దలు వీరభద్ర చారి,శ్యామ్ చారి భాస్కర్ చారి , రమేష్ చారి ఆర్ ఎల్లయ్య చారి, జి బొజ్జయ్య చారి, జి రుక్మ చారి, ఆర్ జంగ చారి, ఆర్ నరసింహ చారి, తదితరులు పాల్గొన్నారు



# ధర్మోజిగూడెం గ్రామంలో భారీగా టిఆర్ఎస్ పార్టీలో చేరిక

**పార్టీ కండువాలు కప్పి**

**పార్టీలోకి సాదరంగా ఆహ్వానించిన కూసుకుంట్ల**

చౌటుప్పల్ వార్త మిర్రర్: చౌటుప్పల్ మండలం ధర్మోజి గూడెం గ్రామంలో మునుగోడు మాజీ శాసనసభ్యులు కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి సమక్షంలో వివిధ పార్టీల నుండి 30 మంది టిఆర్ఎస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు వారందరినీ కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి పార్టీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం టిఆర్ఎస్ జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కెసిఆర్ తెలంగాణ రాష్ట్రంలో ఇస్తున్న సంక్షేమ పథకాలు బడుగు బలహీన ప్రజలకు ఊరటనిస్తున్నాయన్నారు. కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పథకాలు ఆడపడుచుల తల్లిదండ్రులకు ఊరట కలిగిస్తున్నాయన్నారు. రైతుబంధు రైతు బీమా పథకాలు రైతులకు మేలు చేస్తున్నాయన్నారు. దళిత బంధు పథకం దళితుల ఇండ్లలో ఆనందాన్ని కురిపిస్తున్నాయన్నారు. తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిన నుండి సాగు త్రాగునీరు లక్ష్యంగా పెట్టుకున్న తెలంగాణ ప్రభుత్వం ప్రాజెక్టుల నిర్మాణాలతో పల్లెటూర్లు పచ్చదనాన్ని తలపిస్తున్నాయన్నారు. కెసిఆర్ ప్రజలకు ఇస్తున్న అనేక సంక్షేమ పథకాలకు ప్రజలు ఆకర్షితులై టిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు నిరంజన్



గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షులు బత్తుల సింహాద్రి, నాయకులు సామిడి బుచ్చిరెడ్డి, బాల్ రెడ్డి, లింగయ్య, రామచందర్, లింగస్వామి భూపాల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు

# మునుగోడు ఉప ఎన్నిక లో గెలుపు ఓటములు నిర్ణయించేది ఆర్టీసీ కార్మికుల కుంభాల ఓట్లే

కే రాజిరెడ్డి



చౌటుప్పల్,వార్త మిర్రర్: మునుగోడు ఉప ఎన్నిక లో ఏ పార్టీ గెలవాలన్న గెలుపు ఓటములు నిర్ణయించేది ఆర్టీసీ కార్మికుల కుంభాల ఓట్లేనని మునుగోడు నియోజకవర్గ ఆర్టీసీ ఉద్యోగుల సమైక్య కన్వీనర్ కే రాజిరెడ్డి డిమాండ్ చేశారు. ఆదివారం చౌటుప్పల్ మండల కేంద్రంలో ఆర్టీసీ ఉద్యోగుల సమైక్య ఆధ్వర్యంలో ఆర్టీసీ కార్మికులతో ప్రదర్శన నిర్వహించారు. అనంతరం జయశ్రీ ఫంక్షన్ హాల్లో మునుగోడు నియోజవర్గ ఆర్టీసీ ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళన సమావేశం సుర్కంటి మోహన్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించగా వారు మాట్లాడుతూ తెలంగాణలో నియంతృత్వ ప్రభుత్వం నడుస్తుందని సకలజనుల సమ్మెలో ఆర్టీసీ కార్మికులు తన కడుపులు మాడ్చుకుని ఎన్నో రోజులు సమ్మె చేస్తే ప్రభుత్వం హామీలు మాత్రమే ఇచ్చిందని ఇప్పటివరకు నెరవేర్చలేదని మండిపడ్డారు. తెలంగాణ ఆర్టీసీలో 10,400 బస్సులు ఉండేవని ఇప్పుడు 9200కు వచ్చిందని దీనివల్ల ఆర్టిసి ఎలా అభివృద్ధి చెందుతుందని ప్రశ్నించారు .ఆర్టీసీలో ఉద్యోగ అవకాశాలు కల్పించకపోవడంతో డ్రైవర్లే కండక్టర్లుగా విధులు నిర్వహిస్తున్నటువంటి పరిస్థితి ఏర్పడిందన్నారు. ఆర్టీసీలో మహిళా కార్మికులకు ఎనిమిది గంటల పని దినాన్ని ఇవ్వకుండా 16 గంటల పని దినం ఎలా ఇస్తారని ప్రశ్నించారు. ఆర్టీసీల కార్మికుల డిమాండ్లను పరిష్కరించకపోతే మునగోడు ఎన్నికల్లో నామినేషన్లు వేయడానికి సిద్ధంగా ఉన్నామని హెచ్చరించారు. మునుగోడులో ఎన్నికల కోడ్ రాకముందుకే ఆర్టీసీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని అన్నారు. తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థలో 1-4-2017 మరియు 1-4-2021 నుండి రావలసిన రెండు వేతనాలు ఇవ్వాలన్నారు. జనవరి 2020 నుండి రావలసిన 6 డిఏలు. 2013 వేతన సవరణకు సంబంధించిన 50% ఏరియర్స్ కు సంబంధించి ఇచ్చిన బాండ్స్ కాల పరిమితి 5 సంవత్సరాలు పూర్తి అయినందున బాండ్ల డబ్బులు చెల్లించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఆర్టీసీలో సంక్షేమ మండళ్ళను రద్దుచేసి ప్రజాస్వామ్య హక్కులు పునరుద్ధరించాలని యూనియన్ కార్యకలాపాలు అనుమతించాలని అన్నారు. 1-12-2019 రోజున ముఖ్యమంత్రి ప్రగతి భవన్ లో ఆర్టీసీ కార్మికుల తో ఏర్పాటు చేసిన సమావేశంలో టిక్కెట్ తీసుకునే భాధ్యత ప్రయాణికుడిదే అని అమలు చేస్తూ ఇచ్చిన హామీ ని నిలబెట్టుకోవాలని ఆర్టీసీ ఉద్యోగస్తులకు సంపూర్ణ ఉద్యోగ భద్రత కల్పించాలని ప్రధానంగా డిమాండ్ చేశారు. సకల జనుల సమ్మెలో పాల్గొని రిటైర్ అయిన కార్మికులకు సమ్మె వేతనం చెల్లించాలని అన్నారు. ఆర్టీసీ నాయకులు సుర్కంటి వెంకట్ రెడ్డి, ఎంవీ చారి, కత్తుల యాదయ్య, కే రామదాసు, కే రాజయ్య, కె వెంకటరెడ్డి, అంజయ్య, రవీందర్ రెడ్డి, సాగర్, సత్తయ్య, నరసింహ, రమేష్, పి యాదయ్య, సోమేశ్వర్, వెంకన్న, రామకృష్ణ, రవీందర్ రెడ్డి, మలిగ శంకర్, అధిక సంఖ్యలో ఆర్టీసీ ఉద్యోగులు, ఆర్టీసీ రిటైర్డ్ ఉద్యోగులు పాల్గొన్నారు.



## ఆర్.యన్. సి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

వార్త మిర్రర్ సెప్టెంబర్ 18 కుత్బుల్లాపూర్ నియోజకవర్గం : 132 జీడిమెట్ల డివిజన్ పరిధిలోని గాయత్రి నగర్ లో ఆర్.యన్. సి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరం కార్యక్రమంలో పాల్గొని ఈ ఉచిత వైద్య శిబిరాని అందరూ సద్వినియోగం చేసుకోవాలని ప్రజలను కోరిన బిజెపి మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహా రెడ్డి. ఈ కార్యక్రమంలో సుమేర్ సింగ్, సంజీవ రెడ్డి, శర్మ, అశోక్, బీ.కే సింగ్ తదితరులు పాల్గొన్నారు



## తెరాస సీనియర్ నాయకులు గౌరీష్ చేతుల మీదుగా స్మార్ట్ ఓన్డ్ కార్స్ షో రూమ్ ప్రారంభోత్సవం

వార్త మిర్రర్ సెప్టెంబర్ 18 కుత్బుల్లాపూర్ నియోజకవర్గం : 131 డివిజన్ వెంకటేశ్వర నగర్ లో నూతనంగా ఏర్పాటు చేసిన సెలెక్ట్ స్మార్ట్ ఓన్డ్ కార్స్ షో రూమ్ ని ప్రారంభించిన తెరాస సీనియర్ నాయకులు గౌరీష్ అనంతరం మాట్లాడుతూ కస్టమర్ ఆధార అభిమానం పొందుతూ వీడియో దారులకు మంచి సేవలు అందించాలని శు భాకాంక్షలు తెలిపిన గౌరీష్ , సెలెక్ట్ స్మార్ట్ ఓన్డ్ కార్స్ షోరూమ్ నిర్వాహకులు టిఆర్ఎస్ సీనియర్ నాయకులు గౌరీష్ ను సన్మానించారు ఈ కార్యక్రమంలో సత్తి రెడ్డి. మధుకర్. కాలనీ ప్రెసిడెంట్ నాగదీప్. శేఖర్. భగవాన్. అజయ్. బజ్జర్ రెడ్డి మరియు షోరూం నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేస్తున్న నాలాపురం శ్రీనివాస్ రెడ్డి ఆమనగల్ మార్కెట్ యార్డ్ చైర్మన్



వార్త మిర్రర్ న్యూస్ సెప్టెంబర్ 18 : హైదరాబాద్ లోని ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ నివాసంలో కల్వకుర్తి నియోజకవర్గం తలకొండపల్లి మండలం చుక్కాపూర్ గ్రామ పంచాయతీ కి చెందిన తోగరి అశ్విని కిరణ్ కి ముఖ్యమంత్రి సహాయనిధి నుండి ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ గారి సహకారంతో మంజూరైన 1లక్ష రూపాయల చెక్కును ఆమనగల్ మార్కెట్ చైర్మన్ నాలాపురం శ్రీనివాస్ రెడ్డి ద్వారా ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ చేతుల మీదగా అందుకోవడం జరిగింది కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సిఎల్ శ్రీనివాస్ యాదవ్ తలకొండపల్లి మండల రైతు అధ్యక్షుడు పద్మ నరసింహ ఎంపీటీసీ సుధాకర్ రెడ్డి తలకొండపల్లి టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కుమ్మరి శంకర్ టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు దశరథ్ నాయక్ మండలాల యువకులు నాయకులు పాల్గొన్నారు



## మహమ్మదాబాద్ కాంగ్రెస్ గ్రామ శాఖ ఎన్నిక అధ్యక్షుడు పచ్చిపాల తిరుమలేష్ యాదవ్

సంస్థాన్ నారాయణపూర్, వార్త మిర్రర్: నారాయణపురం మండలం మహమ్మదాబాద్ గ్రామ కాంగ్రెస్ పార్టీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలోగ్రామ శాఖ అధ్యక్షుడిగాపచ్చిపాల తిరుమలేశుని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అనంతరం తిరుమలేష్ మాట్లాడుతూ నాపై నమ్మకం తో గ్రామ శాఖ అధ్యక్షుడిగా ఎన్నుకున్నందుకు కాంగ్రెస్ నాయకులకు, నా అభిమానులకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.ఈ కార్యక్రమంలో మునగాల రమణారెడ్డి నల్లబోతు సురేష్ యాదవ్,కుమార్ యాదవ్, అశోక్ యాదవ,నరసింహ యాదవ్, మునగాల మునగాల గోవర్ధన్ రెడ్డి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## జిపిఆర్ లేఔట్ లో సమస్యలు పరిష్కరకై బీజేపీ ప్రయత్నం

వార్త మిర్రర్ సెప్టెంబర్ 18 కుత్బుల్లాపూర్ సర్కిల్: జిపిఆర్ లేఔట్, ప్రగతి నగర్ రెండవ డివిజన్లో దాదాపు 30 వరకు అపార్ట్మెంట్లు నిర్మాణం పూర్తయిన వీధులకు స్ట్రీట్ లైట్లు లేకపోవడం మరియు కనీసం అపార్ట్మెంట్ నుండి వచ్చే డ్రైనేజ్ వ్యవస్థకు అనుకూలంగా డ్రైనేజ్ లైన్లో లేకపోవడం -గుంతల మాయమైన రోడ్లు మరియు ఎస్ వై నెంబర్ :136 పార్కును అభివృద్ధి చేయాలి, విఎన్ఆర్ కాలేజ్ నుంచి డ్రైనేజీని జిపిఆర్ లేఔట్ లోకి వదలడం వంటి సమస్యలను ప్రత్యక్షంగా పరిశీలించి ప్రజలతో సమావేశమై పరిష్కారానికి అధికారులతో మాట్లాడ%శీ% కాకుండా, బిజెపి రేపటి నుండి సమస్యల పరిష్కారాన్ని ప్రయత్నం చేస్తుందని బిజెపి నిజాంపేట్ కార్పొరేషన్ అధ్యక్షులు ఆకుల సతీష్, జిల్లా ఇంటలెక్చువల్ ఫారం కన్వీనర్ ప్రొఫెసర్ చంద్రమౌళి అన్నారు , ఈ కార్యక్రమంలో నాయకులు మురళీకృష్ణ మరియు కాలనీ ప్రజలు తదితరులు పాల్గొన్నారు



## మల్కాజ్గిరి నియోజకవర్గం పరిధిలో ప్రజా సంగ్రామ యాత్రలో పాల్గొన్న బిజెపి మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహా రెడ్డి

వార్త మిర్రర్ సెప్టెంబర్ 18 కుత్బుల్లాపూర్ సర్కిల్ : ప్రజా సంగ్రామ యాత్ర మేడ్చల్ మల్కాజ్గిరి నియోజకవర్గంలో తెలంగాణ బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎం.పీ బండి సంజయ్ కుమార్ నాలుగో విడత ప్రజా సంగ్రామ యాత్ర ఏడవ రోజు పాదయాత్రలో పాల్గొన్న బిజెపి మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహా రెడ్డి జీడిమెట్ల డివిజన్ నాయకులు బిజెపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



## ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవం

వార్త మిర్రర్, ఇబ్రహీంపట్నం రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీలో గల 8 వార్డులో కావలి సురేష్ ఆధ్వర్యం లో జాతీయ జెండా ఎగురవేసి ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవం జరిపారు. ఈ సందర్భంగా కావలి సురేష్ మాట్లాడుతూ ఆనాడు నిజాం పరిపాలనలో తెలంగాణ ప్రజల పైన చేసిన దాడులు హత్యలు ఆడపడుచుల మానవ ప్రాణాలతో ఎలాంటి నీచమైన చర్యలు చేశారో ఈ సందర్భంగా గుర్తు చేశారు ఆరాచకాలు అన్నింటిని నుండి తెలంగాణ ప్రజలు విముక్తి కలగజేయడానికి ఆనాడు వామపక్షాలు తోడ్పాటు తో నిజాం కబంధహస్తాల నుండి తెలంగాణ ప్రజలను విముక్తులు చేశారు ఆ తర్వాత తెలంగాణ రాష్ట్రాన్ని భారతదేశంలో విలీనం చేశారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో జెనిగ శ్రీనివాస్, జొర్రిగల అశోక్, బోళ్ల మహేందర్, శ్రీకాంత్, చంటి, చంద్రశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# ఎట్టకేలకు వేచిచూస్తున్న ఫోన్ రానేవచ్చింది..




రోజువారీ జీవితంలో సెల్‌ఫోన్లు ఒక భాగమైపోయాయి. పొద్దున లేచింది మొదలు.. విషెష్‌లు, పేమెంట్లు, వినోదం, సమాచారం ఇలా అత్యధికం సెల్‌ఫోన్‌తోనే ముడిపడి ఉంటున్నాయి. ఇంతటి ప్రాధాన్యత ఉంది కాబట్టే నూతన టెక్నాలజీ, అధునాతన ఫీచర్లలతో మార్కెట్‌లోకి వచ్చే మొబైల్ ఫోన్ల కోసం యూజర్లు అన్వేషిస్తుంటారు. అలా కొత్త ఫోన్ కోసం ఎదురుచూసేవారికి ఈ రోజు(శుక్రవారం) మార్కెట్లోకి మరో కొత్త ఫోన్ విడుదలైంది. అది ఏ కంపెనీ ఫోన్, ఫీచర్లు, ధర, ఇతర వివరాలపై ఓ లుక్కేద్దాం... చైనా స్మార్ట్‌ఫోన్ తయారీ దిగ్గజం రియల్‌మీ భారత్‌లో ఎట్టకేలకు రియల్‌మీ జీటీ నియో 3టీని శుక్రవారం విడుదల చేసింది. జీటీ సిరీస్‌లో ఇది తాజా ఫోన్. క్వాల్‌కమ్ స్నాప్‌డ్రాగన్ 870 ప్రాసెసర్‌తో ఈ ఫోన్‌ను రూపొందించారు. కొత్త ఫీచర్లు, కొన్ని నూతన అప్‌గ్రేడ్లతో ఈ ఫోన్‌లో మార్కెట్లోకి విడుదల చేసింది. రియల్‌మీ జీటీ నియో 3టీ ఫీచర్లు ఇవే..6.62 ఇంచ్ 120హెచ్‌జెడ్ అమోలెడ్ స్క్రీన్. ఫుల్ హెచ్‌డీ ప్లస్ డిస్‌ప్లేతో వస్తున్న ఈ ఫోన్ టచ్ సాంప్లింగ్ రేటు 360హెచ్‌జెడ్, గరిష్ఠ బ్రైట్‌నెస్ 1300 నిట్స్‌గా ఉన్నాయి. 6జీబీ లేదా 8జీబీ ఎల్‌పీడీడీఆర్4ఎక్స్ ర్యామ్, 128జీబీ లేదా 256జీబీ యూఎఫ్ఎస్ 3.1 స్టోరేజీలతో లభిస్తుంది. ఎమినిది 5జీ బ్యాండ్లకు సపోర్ట్ చేయనున్న ఈ ఫోన్‌లో రెండు నానో సిమ్‌లను వాడుకోవచ్చు. ఇక కెమెరాల విషయానికి వస్తే.. 64ఎంపీ ప్రైమరీ కెమెరా, ఒక 8ఎంపీ అల్ట్రావైడ్ కెమెరా, ఒక 2ఎంపీ మ్యాక్రో కెమెరా ఉన్నాయి. సెల్ఫీల కోసం 16 ఎంపీ ఫ్రంట్ కెమెరా ఉంది. దీంతో ఫొటోలతోపాటు వీడియో కాల్స్ కూడా మాట్లాడుకోవచ్చు. 5000 ఎంఏహెచ్ బ్యాటరీతోపాటు 80వాట్స్ సూపర్‌డార్ట్ ఛార్జింగ్ స్పీడ్ కలిగివుంది. ఆండ్రాయిడ్ 13 ఆపరేటింగ్ సిస్టమ్ ఆధారంగా ఫోన్‌కు రెండేళ్ల సిస్టమ్ అప్‌డేట్స్, మూడేళ్ల సెక్యూరిటీ అప్‌డేట్స్‌ను రియల్‌మీ అందించనుంది.ఇతర ఫీచర్ల విషయానికి వస్తే.. 2 మైక్రోఫోన్లు, డాల్బీ, అట్మోస్ స్పీకర్స్, ఇక ఆప్టికల్ ఫింగర్‌ప్రింట్ స్కానర్ ఉన్నాయి. ఇక ధర విషయానికి వస్తే.. రియల్‌మీ జీటీ నియో 3టీలో 3 వేరియెంట్లలో లభిస్తోంది. 6/128జీబీ వేరియేషన్ ధర రూ.29,999గా ఉంది. 8జీబీ/128జీ వేరియెంట్ రూ.31,999, 8జీబీ/256జీబీ ధర రూ.33,999గా ఉన్నాయని కంపెనీ ప్రకటించింది. డాష్ యెల్లో, డ్రిఫ్టింగ్ వైట్, షేడ్ బ్లాక్ మూడు రంగుల్లో ఫోన్ లభించనుంది. సెప్టెంబర్ 23 నుంచి స్టోర్లలో అందుబాటులో ఉండనుందని కంపెనీ వెల్లడించింది.

## బీ న్యూ మొబైల్స్ స్టోర్లలో భారీ ఆఫర్



హైదరాబాద్: ప్రముఖ మొబైల్స్ విక్రయ సంస్థ బీ న్యూ మొబైల్స్ కస్టమర్ల కోసం ఐఫోన్ 14 సిరీస్‌ను అందుబాటులోకి తెచ్చింది. హైదరాబాద్‌లో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో కంపెనీ సీఎండీ వై బాలాజీ చౌదరి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సాయి నితేష్, యాపిల్ సంస్థ ప్రతినిధులు మార్కెట్లోకి లాంఛనంగా విడుదల చేశారు. ఐసీఐసీఐ బ్యాంకు ద్వారా కొనుగోలుపై 25శాతం కచ్చితమైన బైబ్యాక్ ఆఫర్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు ద్వారా కొనుగోలుపై రూ.5 వేల వరకు క్యాష్‌బ్యాక్ ఆఫర్‌ను పొందవచ్చు."తెలుగు రాష్ట్రాల్లోని 150 అవుట్‌లెట్లలో ఈ మోడళ్లు లభ్యమవుతాయి. కస్టమర్లంతా ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలి" అని సంస్థ సీఎండీ వై.బాలాజీ తెలిపారు.

## పేరు మార్చుకున్న బడా కంపెనీ.. కారణం ఇదే

హైదరాబాద్: విమానాశ్రయాల అభివృద్ధి, నిర్వహణలో ఉన్న జీఎంఆర్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ పేరు మారింది. ఇక నుంచి జీఎంఆర్ ఎయిర్‌పోర్ట్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌గా వ్యవహరిస్తారు. విమానాశ్రయేతర వ్యాపారాలను విడదీసిన తర్వాత కంపెనీ ఈ నిర్ణయం తీసుకుంది. సెప్టెంబర్ 15 నుంచి కొత్త పేరు కార్యరూపంలోకి వచ్చిందని కంపెనీ ప్రకటించింది. ప్రస్తుతం హైదరాబాద్, ఢిల్లీతోపాటు ఫిలిప్పైన్స్‌లోని సెబు విమానాశ్రయాలు జీఎంఆర్ ఎయిర్‌పోర్ట్స్ నిర్వహణలో ఉన్నాయి. ఇండోనేషియాలోని కౌలనాము ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ అభివృద్ధి, నిర్వహణ హక్కులను సంస్థ చేజిక్కించుకుంది. గోవా, ఆంధ్రప్రదేశ్‌లోని భోగాపురం, గ్రీస్‌లోని క్రీతి విమానాశ్రయాలను అభివృద్ధి చేస్తోంది.

## చిన్న కంపెనీల నిర్వచనం సవరణ

న్యూఢిల్లీ: చిన్న కంపెనీలకు నిబంధనల అమలు భారం తగ్గించడం కోసం కార్పొరేట్ మంత్రిత్వ శాఖ.. పెయిడప్ మూలధనం, టర్నోవర్ పరిమితులు సవరించింది. అంతేకాదు, చిన్న కంపెనీల నిర్వచనాన్ని కూడా సవరించింది. చిన్న కంపెనీల పెయిడప్ క్యాపిటల్ గరిష్ఠ పరిమితిని "రూ.2 కోట్లు మించకుండా" అన్న దాన్ని "రూ.4 కోట్లు మించకుండా" అని, టర్నోవర్ పరిమితిని "రూ.20 కోట్లు మించకుండా" అన్నదాన్ని "రూ.40 కోట్లు మించకుండా" అని సవరించింది.

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-5-565, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035 T.S. Owned by Makam Gangadhar and Printed at MGR Publications, H.No. 11-5-565, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035, Editor : B. Sridhar Yadav + 918121529009, RNI.No. APTEL/2013/51038